గ్రీటింగ్స్

నజీర్ అహ్మద్

పోస్టు అని విన్నబడిన కేకకు మేగజైన్ తిరగేస్తున్న రవికి కొద్దిగా ఆశ్చర్యమేసింది తనకు లెటర్స్ వ్రాయటానికి ఎవరున్నారబ్బా! మొన్ననే అమ్మా, నాన్నలకు గ్రీటింగ్స్ పోస్టు చేశాను కదా! అనుకుంటూ తలుపుతీసి పోస్టుమన్ విసురుగా అందించిన కవరును తీసికున్నాడు ఫ్రం రోజా అని కంటపడగానే ముఖంలో ఏదో వేలుగు కొత్త ఉత్సాహం వచ్చినట్లయింది తను పంపించిన గ్రీటింగ్స్‌కు మరలా ఆమె పంపించి ఉంటుంది రవి మనస్సు ఒక్కసారి వెనక్కు వెళ్లింది

* * *

'అక్కయ్యా' అంటూ తలుపుతట్టిన రవికు, తలుపుతీసికుని ఎదురుగా కనిపించిన 'ఆమె'ను చూడగానే ఏదో లోకంలో విహరించివచ్చినట్లనిపించింది వాస్తవంలోకి వచ్చి, అ క్క య్యా లేదా?" అంటూ చలికి వణుకుతున్న పెదవులను అదుపులో పెట్టుకోవటానికి ప్రయత్నం చేస్తున్న అతని అవస్థను గమనించి 'ఒక్కసారి పలువరుస తళుక్కున మెరిసేటట్లు చిర్నవ్వు నవ్వి

"వదినా, అన్నయ్యలు సినిమాకు వెళ్లారు మీరు ? అంటూ ప్రశ్నార్థకంగా చూసింది

ఆ మాటలు వింటుంటే కోయిల కమ్మని స్వరం విప్పినట్లు, వేయి వీణలు ఒక్కసారి మ్రోగినట్లు, పిల్లన గ్రోవి ఆలాపించినట్లు అనిపించింది రవికి

సరిత' మా కజిన్ ఇంతకూ మీరు ?"

"నేను మీ బావగారి చెల్లిను వాళ్లు వచ్చే టయిమ్ అయింది మీ రొచ్చి లోపల కూర్చోండి' అంటూ లోపలకు దారి తీసింది వెనుకనే రవి ఆమె నడుస్తుంటే జడ అటూ ఇటూ ఊగుతూ మనసును మరుమల్లెల పందిరి క్రింద పయనింపజేసింది ఆమె నడక పాటకు తగ్గ లయలు చేస్తున్నట్లనిపించింది

ఉండీ లేనట్లున్న ఆ నడుము సుతారంగా కదులుతుంటే పద్మాలుగు లోకాలు తిరిగింది రవి మనస్సు

ఏమండీ కాఫీ ఏమిటి ఇంకా నిలబడి ఉన్నారు కూర్చోండి' అన్న 'ఆమె' మాటకు ఉలిక్కిపడి ఆమె కన్నులలోకి చూశాడు చేపలాంటి కళ్లలో ఏదో మెరుపు మెరిసి మాయమయిందనిపించింది ఆ కళ్లలో తన ప్రతిబింబాన్ని చూసి రవ్వంత ఆనందం వేసింది ఏదో వింత కాంతి ఆమె కన్నులలోనుండి సూటిగా అతని హృదయాన్ని తాకిందనిపించింది కాఫీ కప్ అందుకుంటుండగా తగిలిన ఆమె చేతివ్రేళ్ల స్పర్శ ఏదో తెలియని మధురాను భూతిని, ఎప్పుడూ పొందని అనిర్వచనీయమైన ఆనందాన్ని కలిగించింది

కాఫీ అందించిన తరువాత వ్రక్క గదిలోకి వెళ్లి ఏదో పత్రిక తిరగేస్తోంది ఆమెను చూస్తూ ఆలోచనలో పడ్డాడు రవి ఈమె పేరేమై యుంటుంది? ఏమిటి ఈమెలో ఆ వింత ఆకర్షణ! ఎందుకు పదేపదే చూడాలనిపిస్తుంది. పెళ్లయినట్లులేదు. బావగారు ఎప్పుడు చెప్పలేదే తనకు.



పేరడిగితే, అని అనుకున్నాడు కాని, గొంతు దాకా వచ్చిన మాటలు పెదవుల దాకా చేరనేలేదు. తను ఎవరో తెలియకుండానే ఇంత రాత్రివేళ ఇంట్లోకి రానిచ్చిందంటే ధైర్యవంతురాలే!అనిపించింది.

భయట స్కూటరాగిన చప్పుడు సరిత, సుధీర్‌లు వచ్చారన్నట్లు తెలియజెప్పింది. క్రొత్తగా పెళ్ళవటము వలన సినిమాలకు, షికార్లకు ఫ్రీగా తిరిగేస్తున్నారు. సుధీర్‌కు పోర్టులో మంచి ఉద్యోగమే. లోపలకు వచ్చి రవిను చూడగానే, "ఏరా రవి, ఏమిటసలు ఇటు రావటమే మానేసావు?" అంటూ నిమ్మారంగా అంది నవ్వుతూ సరిత. "ఎలా ఉందోయ్ నీ క్రొత్త జాబ్?" అంటూ సుధీర్ పరామర్శించారు. ఎస్. బి. ఐ. లో ఈమధ్యనే చేరాడు క్లర్క్‌గా. బ్యాంక్ దగ్గరే చిన్న రూం తీసికుని, అప్పుడప్పుడు వీళ్ళను చూసి పోతుంటాడు రవి. వీళ్ళతో మాట్లాడుతున్నాడన్న మాటే గాని కళ్ళు మాత్రం ఆ లతాంగిని గమనిస్తునే ఉన్నాయి. సరిత లోపలకు వెళ్ళి 'ఆమె'తో మాట్లాడింది. 'ఆమె' బయటకు వస్తుంటే. "ఈమె మా చెల్లెలు 'రోజా'. ఇక్కడే యం॰ యస్. సి. చేయటానికి వచ్చింది" అంటూ నా వైపు చూశాడు.

"మీ చెల్లెలని తెలిసింది. పేరు ఇప్పుడే విన్నాను" అంటూ పరిచయం చేసుకున్నాడు తనను తాను రవి. ఆ సుమధుర సుమ గీతావనంలో విరిసిన పుష్పం 'రోజా' అనుకుంటూ వారివద్ద సెలవు తీసికుని రూంకు వచ్చి పడ్డాడు. ఉద్యోగం రావటం వలన బ్రహ్మచారత్వాన్ని పారద్రోలాలని నాన్న వ్రాసే ఉత్తరానికి జాబు వ్రాయాలనుకున్నాడు.

నిద్రపోదామని కళ్ళు మూసుకున్నా రాలేదు. బయటకు వచ్చిన రవికు వెన్నల వసంతం పలకరించింది. శరద్రాత్రి వెన్నెల పైట వేసినట్లు, నక్షత్రాల పూలను తలలో తురుముకున్నట్లనిపించింది. మబ్బులు క్రిందికి జారుతున్న వెండి దిబ్బలా అనిపించసాగింది. చల్లని గాలి రివ్వున ముఖాన్ని తాకగా, ఆ గాలిలో ,'రోజా' గుబాళింపు ముక్కుకు సోకినట్లనిపించింది. చందమామలో 'రోజా'

గ్రీటింగ్స్

కనిపించింది. గుండ్రమైన, ఎర్రని ఈ ఆ మొఖంలో పెదవి క్రిందున్న పుట్టు మచ్చ ఎంత శోభ నిచ్చింది! నుదురును సుతారంగా అంటిపెట్టుకున్న ఉండీ లేనటువంటి ఆ చిన్ని బొట్టు ఏర్పిత కాంతిని యిచ్చింది కదా!

రవికనిపించింది 'నే నా అమ్మాయిని ప్రేమించానా? అని. ఏమో తనకు అసలు ప్రేమంటే ఏమిటో తెలియదు. అదెలాగుంటుందో తెలియదు. ప్రేమను రోజా దగ్గర వెతకాలనే నిర్ణయానికొచ్చాడు. నిర్ణయంలోనే నిద్రాదేవి వలపుల పూదండ వేసి తన ఒడిలోకు లాక్కుంటుండగా లోపలకు వచ్చేసాడు.

ఉదయణన్నే నిద్ర లేవగానే కనిపించిన మంచులో కూడా ఏకసిస్తున్న 'రోజా' పుష్పము కనులముందు సాక్షాత్కరించింది. త్వర త్వరగా స్నానం వగైరాలు ముగించుకుని రేవతింటికి బయలుదేరాడు ఆఫీసులో సెలవు పడేసి. రవిని చూడగానే సుధీర్ ఎగిరి గంతేసినంత పన్జేసి "రవి, ఈరోజు నువ్వు నాకు కొద్దిగా హెల్ప్ చేసి పెట్టాలోయ్. మీ. బ్యాంక్‌లో సెలవు పడేసి మా రోజాను యూనివర్శిటీలో జాయిన్ చేసి రావాలోయ్. నాకు అర్జంటుగా పని తగిలింది. నేనే రోజాను తీసుకుని నీవద్దకు వద్దామనుకునేంతలో నువ్వే వచ్చావు."

దానిదేముంది బావగారూ నేను వెళ్ళి వస్తానెండి." అన్నాడు రవి. సెలవు ముందే పెట్టి వచ్చాడన్న విషయం ఎత్తకుండా 'రోజా'తో ఎంత సేపు గడపాలో, ఆ అనందాన్ని ఎలా పంచుకోవాలో అని ఆలోచించుకుంటున్నాడు. రేడియోలో అప్పుడే జేసుదాసు కంఠం నుండి "ఆజ్ సే పహెలే....." పాట మృదు మధురంగా వినపడుతూంది. పాటకు తగ్గట్టు అతని హృదయం పల్లవులు పలుకుతూంది. సరిత అందించిన కాఫీ నేవించి బయట పడ్డారు రవి, రోజాలు.

సిటీ బస్‌లో అందులో వైజాగ్ బస్సుల్లో ఎక్కితే ఎక్కడ 'రోజా' నలుగుతుందోనని, అంతకుమించి ఆమె మరో వైపు, తను మరో వైపు ఎక్కాల్సి వస్తుందని. 'రోజా' తన ప్రక్కనే ఉండాలని ఆలోచించి రవి ఆటోను పిలిచాడు, చిరు చెమటలను కర్చీఫ్‌తో సుతారంగా అద్దుతూ. ఒక చేత్తో చీర కుచ్చెళ్ళను పట్టుకుని ఎక్కి కూర్చుంది రోజా. ప్రక్కనే రవి. ఆటో కదిలింది. రవి మనస్సూ కదిలింది. ఈమెను తను ప్రేమించేసాడు. ఆమె ప్రేమిస్తుందో? లేదో? ఏది ఏమైనా హృదయపు వలపుల పూ మొగ్గయిన 'రోజా' ను తన అనురాగాల పందిరి క్రింద ఏకసింప జేయాలనే తలంపుకు వచ్చాడు. గాలికి ఎగురుతున్న ఆమె పైట కొంగు అతని ముఖాన్ని తాకి పులకింప జేస్తుంది. ఆమె వైపు చూశాడు రవి. ఏమిటి ఈమెలో ప్రత్యేకత? అనుకున్నాడు. రోజా తను బ్యాంక్‌లో తన కొలీగ్ అయిన 'వసంత'ను చూస్తుంటాడే. ఆమె అందమయినదే. వసంతను చూస్తే తనకే భావమూ కలగదే! అందుకు కారణము తను వసంతను ప్రేమించలేదు కాబట్టి అనుకుని 'రోజా' ముఖం వైపు చూశాడు. ఎంత ప్రశాంతంగా ఉంది! బహుశా, ఆమె ఇప్పుడు తను చేరబోయే కోర్స్ గురించి ఆలోచిస్తూ ఉంటుంది. లేక తన గురించేమైనా ఆలోచిస్తుందా? అని అనుకుంటుండగా యూనివర్శిటి రావటంతో ఆటో తో పాటు రవి మనస్సూ ఆగింది.

పెద్ద చదువులు అందులో యూనివర్శిటి కాబట్టి ఆడా, మగా అంతా కలిసి నడుస్తున్నారు. కొంతమంది పెద్దగా మాట్లాడుకుంటూ వెళుతుంటే మరి కొంతమంది గుస గుసలుగా మాట్లాడుకుంటున్నారు. ఆ వాతావరణం చాలాకొత్తగా అన్పించింది రోజాకు. మోడరన్ డ్రస్సులలో కొంతమంది అమ్మాయిలు రోజా కంటపడకపోలేదు. ఆటోకు డబ్బు లిచ్చిన రవి,

"రోజాగారు పదండి పోదాం" అంటూ తాము దిగిన ప్రదేశాన్ని యూనివర్శిటీ 'ఇన్ గేట్' అంటారని చెప్పాడు. "అలాగా" అన్నట్లు తలూపింది. మిత భాషేమో అనుకున్నాడు. 'ఫిజిక్స్' డిపార్ట్‌మెంట్ వద్ద రోజా యింటర్వ్యూ తతంగం ముగిసేటప్పటికి గంట పట్టింది. పేరు కది యింటర్వ్యూ. కేవలం ఒరిజినల్స్ తీసికుని, ఫీజ్ చెల్లించటమే.

"మీకు చాలా శ్రమ కలిగిస్తున్నాను కదూ!" అంది.

"అబ్బే! దానిదేముంది లెండి. మీరు నాకు అదే మా సరితకు కావలసిన వారు కదా!" నడుస్తూ అన్నాడు రవి.

అలసిపోయినట్లున్న ఆమె ముఖాన్ని చూసి ప్రక్కనే ఉన్న 'క్యాంటీన్'లో 'కాఫీ' తాగుదాం అందామనుకుని వెంటనే 'లా' కాలేజ్, సైన్స్ కాలేజ్'లు ఆ ప్రక్కనే ఉన్నాయని గమనించి తమాయించుకున్నాడు. మరలా 'ఔట్‌గేట్' వద్ద ఆటో ఎక్కి 'అప్సర'లో టిఫిన్, కాఫీలు సేవించి ఆమెను యింటివద్ద దిగబెట్టి వెళ్ళిపోయాడు రవి, మనసునిండా ఏవో చెప్పరాని అనుభూతులను మిగుల్చుకుని.

సమయం చిక్కినపుడల్లా 'రోజా'ను ప్రేమిస్తున్నాడు 'రవి'. ప్రతీ సాయంత్రం సరితింటికి వెళ్ళటం, 'రోజా'తో కబుర్లాడటం చేస్తున్నాడు. అతనికదో



కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగా వుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.

★ నిన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకు ఐదారువారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు – బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద ని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతి కించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

– సం॥

గ్రీటింగ్స్

ఏన చర్యయింది. రోజా' కూడా సరదాగా, చనువుగా ఉండేది రవి దగ్గర. ఒక్కోసారి ఆమె మనస్తత్వము అర్థమయ్యేది కాదు రవికు. రెండు నెలలు గడిచాయి. వీలుచూసుకుని అక్కయ్యతో రోజాను తను పెళ్లి చేసుకోవాలనుందని చెప్పాలనుకున్నాడు. ఏమన్నా అనుకుంటుందేమో! అనే భయం మరో వైపు. అడిగినా తప్పులేదు కదా అని మరో వైపు. అసలు ఆమెనే అడిగిస్తే ...!ఏమిటో ఈ పాడు మనస్సు సరిగ్గా ఉండి చావటల్లేదని తనను తాను తిట్టుకుంటున్నాడు రవి రోజూ.

చివరికోరోజు ధైర్యం చేసి యూనివర్శిటీ కెళ్లాడు అప్పుడే క్లాస్‌నుండి బయటికి వస్తున్న రోజా, రవిను చూసి ఫ్రండ్స్‌తో ఏదో చెప్పి దగ్గరకు వచ్చింది.

"ఏమిటి! దారి తప్పి వచ్చినట్లున్నారు."

"దారి చూసుకునే వచ్చానండి." అన్నాడు అసలు విషయం ఎలా పెట్టాలో అర్థం కాక.

"ఈ రోజు మీరు బ్యాంక్‌కు వెళ్లలేదా?" అంది నడుస్తూ.

"లేదండి. మీ కోసమే ...." అంటూ నసిగాడు.

"నాకు ఈ రోజెందుకో బోర్‌గా ఉంది. యింటి కెళ్లి సినిమా కెళ్దాం పదండి."

"అది కాదు రోజాగారు, నేను మీతో కొద్దిగా మాట్లాడాలి."

"అదేవిటండోయ్ క్రొత్తగా ..."

"నేను మా ఊరు వెళ్తున్నానండి 'పెళ్లి చూపుల' కోసం ..." ఒక్క క్షణం 'రోజా' ఎందుకో అగి, అతని వైపోసారి చూసింది. తలవంచుకున్నాడు రవి.

"మరలా ఎప్పుడు రావటం?"

"రెండు రోజుల్లో."

ఆ తరువాత బస్ స్టాప్ రావటంతో మాటలు ఆగిపోయాయ్. అసలు విషయం మాట్లాడనేలేదు. ఏదో జరుగుతుందనుకున్నాడు కాని జరుగనేలేదనే కంటే తను జరుగనివ్వలేదు. అడిగితే బాగుండేదనిపించింది. అసలు, ఆ అమ్మాయి తనను ప్రేమిస్తోందా? ప్రేమించినా ఆడపిల్ల కనుక బయటకు చెప్పట్లేదనిపించింది. కాని, తను మగాడే! చెప్పవచ్చుగా. పోనీ వేరే యితర పద్ధతుల-ద్వారానైనా తెలియజెయ్యాలనుకున్నాడు. అంతలో బస్సు రావటము, ఎక్కటం, ఇద్దరూ ఇల్లు చేరటం జరిగాయి.

రవితన ప్రేమను ఎలా వెల్లడించాలా? అని రాత్రింబవళ్లు బుర్ర బ్రద్దలు కొట్టుకుని ఆలోచిస్తే కనుచూపు మేరలో ఆశాకిరణంలా జనవరి కనిపించింది. పదిరోజులుందనగానే 'వైజాగ్'లో వున్న షాప్స్ అన్ని వెతికి, ఒక గ్రీటింగ్ కొన్నాడు. తన ప్రేమను వెల్లడిచేసే మంచి వాక్యం ఎక్కడో కాపీకొట్టి రోజాకు 30 తారీకున చేరేటట్లు ఆరోజే లోకల్ పోస్టు చేశాడు థైరక్ట్‌గా యివ్వటానికి ధైర్యం చాలక.

* * *

ఆలోచనలను కట్టి పెట్టి, కవరును ఓపెన్ చేసిన రవి నిశ్చేష్టుడయ్యాడు. ఆ కవరుల్లో తను పంపిన 'గ్రీటింగ్' సగం ముక్కు ఉంది. ఆమె ఉద్దేశ్యమేమిటో అతనికి అర్థమయి చావలేదు. జీవితంలో అర్థాంగిగా ఉండటానికి అంగీకారమా? లేక 'నీ ప్రేమ నా కొద్దు' అనే దానికి సంకేతమా? ఏమిటసలు? ఆమె మనస్తత్వము? ఈ రాత్రంతా పాపం రవికు నిద్ర సరిగ్గా పట్టనేలేదు. ఆ మరుసటి రోజే జనవరి ఫస్ట్. రెండవ తేదీన 'రోజా' ఊరెళ్లి పోయి మరలా సెలవులయిపోయేటంత వరకూ రాదని, రేపేదో ఒకటి చేయాలనుకున్నాడు.

మర్నాడు ప్రొద్దున్న 'నెగిటివ్'ను వదలివేసి 'పాజిటివ్'ను స్వీకరించి అసలు విషయం తేలుద్దామని సరిత ఇంటికి వెళ్ళాడు. బైలక్ సరిత, సుధీర్‌లు ఎక్కడికో వెళుతూ స్కూటరుమీద కనిపించారు దారిలో ఇంట్లో ఏదో సర్దుకుంటున్న రోజా తలుపు చప్పుడైతే వెళ్ళి తీసింది. ఎదురుగా వున్న రవిని చూసి, నవ్వి 'లోపలకు రండి' అని అనబోతుండగా "ఐ లవ్ యూ" అని గబ గబా వెళ్ళిపోయాడు రవి. రోజా పెదవులమీద చిరునవ్వు వెలిసింది. ఆ తర్వాత రెండు నెలలకు జరిగిన పెళ్ళికి అంతా తామే అయి దగ్గరుండి జరిపించారు సరిత, సుధీర్‌లు. ఇంతకూ జరిగింది రోజా పెళ్ళి తాను మనసారా ప్రేమించిన వాళ్ళ బావ శంకరంతో. రవికి అప్పుడు వెలిగింది ఆ గ్రీటింగ్ ముక్క అర్థం. □

గమనిక

డాక్టర్ సలహాలు, ప్రశ్నావళి శీర్షికలకి ప్రశ్నలు పంపేవారు ఆ శీర్షిక పేర, ఆంధ్రసచిత్ర-వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-520 003 అన్న చిరునామాకి పంపాలి. రాసిన వారి పేరు, పూర్తి చిరునామా ఇవ్వడం ఎంతైనా అవసరం అని గమనించగోరుతున్నాము. సం.

తేడా....!

కాసుకు అమ్ముడయి
కొన్న యజమాని పట్ల
విధేయత చూపుతాయి
ఆ నోరులేని పశువులు
కట్నానికి అమ్ముడు పోయీ
ఎదురు తిరుగుతాయి
ఈ నోరున్న పశువులు.

– తాతినేని తులసీ మోహన్